


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 19-11-2025 | పేజీలు: 16


## రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు



- ఎల్లవేళలా అండగా ఉంటాం
- బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్
- నేరడిగొండ జిన్నింగ్ మిల్లులో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో సోయా, పత్తి కొనుగోలు పరిశీలన

3లో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్లనే రైతులకు కష్టకాలం

- పోరాటాల ద్వారానే సమస్య లు పరిష్కారం
- రైతులకు అండగా ఉండి సమ స్యల సాధన కోసం పోరాటం తీవ్రతరం చేస్తాం
- 21న జాతీయ రహదారి దిగ్బం ధం
- రైతులు పెద్ద ఎత్తున తరలి రా వాలి
- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతు సమస్యలపై ఆదిలాబాద్ జిల్లాలో పర్యటన

2లో



## నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు పోరాటంచేయాలి

- మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం గా, ట్రాఫిక్ నియమ నిబంధన లపై, మహిళల రక్షణ అంశాల పై విద్యార్థులకు అవగాహన
- మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ద పోరాడతామని ప్రతిజ్ఞ
- విద్యార్థినిలకు రక్షణగా 24 గం టలు అందుబాటులో పోలీసు అక్క
- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలి
- స్థానిక ప్రైవేటు పాఠశాల లో ఏర్పాటుచేసిన అవగాహన
- నార్కో టెర్రరిజంకి వ్యతిరేకంగా పోరాడాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

5లో

## యోగా చాంపియన్షిప్‌లో సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారుల కీర్తి




**నవంబర్ 18( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా వెంచర్ల గ్రామం జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన 69వ ఎస్జీ ఎఫ్ స్టేట్ లెవెల్ యోగా చాంపియన్షిప్ 2025-26 పోటీలు నవంబర్ 15 నుండి 17, 2025 వరకు రాష్ట్ర స్థాయిలో విజయవంతంగా జరిగాయి. ఈ పోటీల్లో రామకృష్ణపూర్ పట్టణానికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన బిఎల్ ఆల్ఫా కాన్వెంట్ హై స్కూల్?, టిఎస్ మోడల్ స్కూల్‌కు చెందిన చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరచి అందరి ప్రశంసలు అందుకున్నారు. వీరు అండర్%-%14 బాలుర, బాలికల కేటగిరీలలో సిల్వర్ బ్రౌన్ మెరిట్ మెడల్స్ సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభావంతులుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ డీఈఓ మదినయ్య, ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎండి యాకూబ్, బిఎల్ ఆల్ఫా కాన్వెంట్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ బ్లేస్సీ, టిఎస్ మోడల్ స్కూల్ హెచ్ఎం, సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్పర్సన్, యోగా కోచ్ మెర్సీ రాణి విద్యార్థులను అభినందించారు. అనంతరం యోగా కోచ్ మెర్సీ రాణి మాట్లాడుతూ చిన్నారుల కృషి, శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్లనే రైతులకు కష్టకాలం





**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ల సమస్యలు ఏమాత్రం పట్టించుకోకుండా దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిల వల్లనే రైతులకు కష్టా లు ఎదురవుతున్నాయని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతు సమస్యలు తెలుసుకోవడానికి ఆయన మంగళవారం ఆదిలా బాద్ జిల్లాలో పర్యటించారు. పత్తి రైతులకు వచ్చిన కష్టాల కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కారణమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల మీద రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని విమ ర్శించారు. పత్తి లో తేమ 20% ఉన్నా కూడా కొనాలని డిమాం డ్ చేశారు. నాడు కేసీ ఆర్ ఉ న్నపుడు ఏ విధంగా రైతులు పండించిన పంటలు కొన్నారో అదే విధంగా కొనుగోలు చేయా లని డిమాండ్ చేశారు. రైతు బాగుపడాలని, గుండెల నిండా ప్రేమ ఉన్న వ్యక్తి నాయకుడు అయితేనే రైతుల జీవితాలు బాగు పడతాయని, ఇలాంటి వాళ్లు గెలిస్తే ఎలాంటి లాభం ఉండదని కేటీఆర్ అన్నారు. బోనస్ దేవుడెరుగు అసలు రైతన్న పండించిన పంట కొనే టోడే దిక్కులేదని అన్నారు. రైతన్నల సమస్యల పరిష్కారా నికి పోరాటాలు మాత్రమే మార్గం అని, రాష్ట్ర కాంగ్రెస్, కేంద్ర బీజేపీ ప్రభుత్వాలు దిగొచ్చేదా కా బరాబర్ కొట్లాడుదామని అ న్నారు. ఈ నెల 21న జాతీయ రహదారి దిగ్బంధం కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుంద ని, 21 న రైతులందరూ బోరా జ్ కదిలి రావాలె! అని అన్నా రు. తాము (బీఆర్ఎస్ పార్టీ) రైతులను కలుస్తాం అంటే కాం గ్రెస్ ప్రభుత్వానికి భయమెందు కు? అని ప్రశ్నించారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుంటే ఇవ్వాళ అదిలాబాద్ మార్కెట్ యార్డ్ ని ఎందుకు బంద్ పెట్టారు? అని అన్నారు.ఆదిలాబాద్ కాటన్ మార్కెట్‌కు చేరుకుని, పత్తి రైతులను బీఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశా రు. జిన్నింగ్ మిల్లు వద్ద సో యాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టిఆర్ పరిశీలించారు. రైతులు ఎవరూ అధైర్య పడకండి, మీ కు అండగా బీఆర్ఎస్ పార్టీ, కే సీఆర్ ఎల్లవేళలా అండగా ఉం టామని, రైతులకు కేటీఆర్ ధై ర్యం చెప్పారు. మళ్ళీ బీఆర్ ఎస్సే అధికారంలోకి వస్తుంద ని, రైతుల సమస్యలు పరిష్కా రం చేస్తామని ఆయన అన్నా రు. కేసీఆర్ హయాంలో రైతు లకు ఎటువంటి కష్టం లేకుండా చూ సుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నా మని ఆయన గుర్తుచేశారు. రై తులు ఎదుర్కొంటున్న సమ స్యను కేటీఆర్ దృష్టికి తీసుకు వచ్చారు. చలి కాలంలో తప్ప కుండా తేమశాతం ఎక్కువగానే ఉంటుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 20 నుంచి 22 శాతం తేమ ఉన్నప్పటికీ పత్తి కొనుగోలు చేయడం జరి గిందని ఆయన అన్నారు. తే మశాతం పెంచాల్సిందేనని అ న్నారు. ఎలాంటి కొర్రీలు పెట్ట కుండా రైతులు పండించిన పం టలను కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రై తులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించే వరకు క లిసి పోరాడుతామని ఆయన భరోసానిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చే వరకు తమ పోరాటం కొనసాగు తుం దని స్పష్టం చేశారు. తక్షణమే ప్రభుత్వాలు రైతు సమస్యల ను పరిష్కరించి గిట్టుబాటు ధ రలు కల్పిస్తూ ఎలాంటి నిబంధ నలను విధించకుండా కొనుగో లు చేయాలని, మొక్కజొన్న, సోయా ఎలాంటి నిబంధనలు విధించకుండా, పరిమితి నిబం ధన లేకుండా కొనుగోలు చే యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కోరుట్ల ఎ మ్మెల్యే విద్యా సాగర్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్ర శాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మాజీ డిసిసిబి చైర్మన్ రాం కిషన్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడుంబా , దేశీదారు తయారీ దారులకు 50,000 జరిమాన

**ఇచ్చోడ ఎక్సైజ్ సిఐ జుల్ఫీకర్ అహ్మద్**



**ఇచ్చోడ, నవంబర్ 18,( ప్రజా జ్యోతి):** ఇచ్చోడ ఎక్సైజ్ పరిది లో త రుచూ గుడుంబా, దేశీదారు తయారు చేస్తూ విక్రయిస్తున్న ఇద్దరికీ రూ 50 వేలు జరి మా నా విధించినట్లు ఇచ్చోడ ఎక్సై జ్ సిఐ జుల్ఫీకర్ అహ్మద్ తెలి పారు. గుడిహత్నూర్ మండలం లోని ముత్నూర్ గ్రామానికి చెందిన రామంచల జమున అనే మహిళ పలుమార్లు గు డుంబా తయారు చేస్తూ దొర కడంతో గుడిహత్నూర్ తహసీ ల్దార్ రూ. 20, 000 /- జరిమా నా విధించినట్లు ఎక్సైజ్ సీఐ జుల్ఫీకర్ అహ్మద్ పేర్కొన్నారు. సొనాల మండలం గుట్ట పక్క తండా గ్రామానికి చెందిన మట్ట చందర్ సింగ్ పలుమార్లు మహరాష్ట్ర కి చెందిన దేశీ దారు అమ్ముతూ పట్టు బడటం తో 30, 000/- జరిమానా ను సొ నల తహశీల్దార్ విధించినట్లు తెలిపారు. జరిమానా ను సద రు వ్యక్తులతో మంగళ వారం చా లానా రూపం లో(20,000 ం30,000) 50,000 రూపా యలు కట్టించి నట్లు ఎక్సైజ్ సీఐ జల్ఫీకర్ అహ్మద్ తెలి పారు. ఎవరైనా గుడుంబా గానీ, మహారాష్ట్ర కు చెందిన లి క్కర్ తీసుకు వచ్చినా అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటా మని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జూల్ఫీకర్ అహ్మద్ తెలిపారు.



# వయోవృద్ధుల పట్ల శ్రద్ధ వహించాలి

**బర్కత్పుర అంగనవాడి సెంటర్లో అవగాహన సిడిపిఓ శ్రీలత వెల్లడి**

**ఖానాపూర్ నవంబర్ 18( ప్రజా జ్యోతి ) :** సీనియర్ సిటిజన్ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని బర్కత్పుర అంగనవాడి సెంటర్లో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీలత మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా మెలిగి వాల్ల బాగోగులను చూసుకోవలసిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందని అన్నారు వీరి పోషణ విస్మర్చినట్లయితే చట్టపర శిక్షకు అర్హులవుతారని వయవృద్ధుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించారని ఉదయం 8 నుండి తిరిగి 8 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ నెంబర్లు పనిచేస్తాయి అన్నారు ఇలాంటి సమస్యలున్న సీనియర్ సిటిజన్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1 4 5 6 7 వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి ఆశా వర్కర్ సుప్రియ తోపాటు ఆ ప్రాంత వయవృద్ధులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలి

**కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బజరంగ్ దళ్ అవగాహన**



**ఖానాపూర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి ) :** దేశవ్యాప్తంగా విదేశీకుట్ర వల్ల మత్తు డ్రగ్స్ పదార్థాలను విద్యార్థులకుఅంట కడుతున్న దృశ్య విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన నిర్వహిస్తున్నట్లు బజరంగ్ దళ్ నాయకులు కాశివేణి ప్రణయ్ కుమార్ అన్నారు ఖానాపూర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నషముక్తి భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ మహిళా ఎస్సై జ్యోతి మణి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ పాఠశాల ప్రిన్సిపాల్ గంజి శ్రీనివాస్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పిన్నవయసులో చదువు ఆటలు పాటల పట్ల ధ్యాస ఉండాలి తప్ప డ్రగ్స్ పై వ్యామోహం పెంచుకోరాదని సూచించారు

# ప్రజా ప్రభుత్వం పై విమర్శ లా..?

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** అధికారంలో ఉన్న పదేళ్లలో ఏనాడు రైతుల గురించి పట్టిం చుకోని బీఆర్ఎస్ నాయకులు నేడు రైతులపై లేని ప్రేమను ఒ లక బోస్తున్నారని కేటీఆర్ ఆ దిలాబాద్ పర్యటనపై ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి మంగళవారం ఆయన ఒక ప్రకట నలో విమర్శించారు. కేంద్ర ప్ర భుత్వ తప్పిదాలను రాష్ట్ర ప్ర భుత్వానికి ముడివేసి మాట్లా డటాన్ని ఖండించారు. కాంగ్రెస్ ప్రజా పాలన పట్ల ప్రజలు సం తోషంగా ఉన్నారన్నారు. అస లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమ ర్శించేందుకు ఏ చిన్న అవకా శం కూడా ప్రతిపక్షాలకు లేనం తగా ప్రజా ప్రభుత్వాన్ని నడు పుతోందని అన్నారు. మీ పదేళ్ల లో కాని అభివృద్ధిని రెండేళ్లలో చేసి చూపిందని అన్నారు.మీ ప్రభుత్వ హయాంలో ఏనాడై నా నష్టపోయిన రైతును ఆదు కున్నారా అదే కాంగ్రెస్ ప్రభు త్వం ఎకరాకు పదివేల నష్ట పరిహారం అందిస్తుందన్నారు.

# రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు





**నేరడిగొండ, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** అతివృష్టి అనావృష్టి వల్ల పం టల దిగుబడి పూర్తిగా తగ్గి పో యింది. పంటలు పూర్తిగా రం గు మారాయి. మార్కెట్ లో గి ట్టుబాటు ధరలు కూడా లేవు పాలకులు, ప్రభుత్వం పట్టించు కోవడం లేదు అయినా రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు ప్రభుత్వం దిగి వచ్చి రైతులకు న్యాయం చేసే వరకు అండగా ఉంటాం, మద్దతు గా పోరాడుతామని బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళ వా రం బిఆర్ ఎస్ పోరుబాట లో భాగంగా కెటిఆర్ ఆదిలాబాద్ పర్యటన లో భాగంగా నేరడి గొండ జిన్నింగ్ మిల్లులో సో యాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలసి పరిశీ లించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా అధైర్య పడకండి మీకు అండగా కేసీఆర్ బిఆర్ ఎస్ పార్టీ రైతులకు ఎల్లవేళలా అం డగా ఉంటామన్నారు. ఆందోళ న చెందుతున్న రైతులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేర డిగొండలో రైతులకు ధైర్యం చె ప్పారు. మళ్ళీ మనమే అధికా రంలోకి వస్తాం రైతుల సమ స్యలు పరిష్కారం చేస్తాం అని అన్నారు. కేసీఆర్ హయంలో రైతులకు ఎటువంటి కష్టం లే కుండా చూశాం, ఊరూరా కొ నుగోలు కేంద్రాలు ఏర్పాటు చే సి ప్రతి ధాన్యం గింజ కొన్నాం అని అన్నారు.

**కెటిఆర్ కు ఘణ స్వాగతం పలికిన జాన్సన్ నాయక్**

పత్తి సోయా రైతన్నలకు మద్ద తుగా బీఆర్ఎస్ పోరుబాటలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ని నిర్మల్ గం జాల్ టోల్ ప్లాజా వద్ద నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకు లు, కార్యకర్తలతో కలిసి బీఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజ కవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఘణంగా స్వాగతం ప లికారు. రైతు కండువా కప్పి ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాకు స్వాగతం పలికారు.

**బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్**

రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలను తెలుసుకొని, వారు అధైర్య పడకుండా ధైర్యం ఇ వ్వడం కోసం ఆదిలాబాద్ జిల్లా కు వచ్చిన బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘణంగా స్వాగతం ప లికారు. పెద్ద ఎత్తున కార్య కర్త లతో కలిసి నేరడిగొండ సమీ పంలో ఉన్న రోల్ మామడ టో ల్ ప్లాజా వద్దకు చేరుకుని ఘణ స్వాగతం పలికారు.

# గంగపుత్రులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



**ఇంధన్ పల్లి చెరువులో చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంధన్ పల్లి ఊరచెరువులో చేప పిల్లలను గంగపుత్రులతో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వదిలారు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలను అబివృద్ధి పరచడమే లక్ష్యంగా పాలన చేస్తున్నామని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని. మత్స్య శాఖ మంత్రివర్యులు వాకాటి శ్రీహరి నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని చెరువుల్లో 100% ఉచిత రాయితీ పై చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నా అన్నారు . ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు గంగపుత్ర మత్స్యకార సంఘం సభ్యులు , జాలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో మహిళా సంఘాల పాత్ర కీల కం

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇళ్లు నిర్మాణం చేసుకోవడంలో మహిళా సంఘాల సభ్యుల పా త్ర చాలా కీలకమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణం పై మున్సి పల్ కార్యాలయంలో మంగళ వారం మహిళా సంఘాల స భ్యులు, మున్సిపల్ అధికారు లతో రివ్యూ మీటింగ్ ఏర్పా టు చేసిన సమావేశంలో అదన పు కలెక్టర్ రాజేశ్వర్ రావు, ము న్సిపల్ కమిషనర్ రాజు తో క లిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఇందిరమ్మ ఇంటి లబ్ధి దారులకు ఇంటి నిర్మాణం కో సం డబ్బులు లేకుంటే మహిళ సంఘాల నుండి కొంత డబ్బు లు అందించే బాధ్యత మహి ళా సంఘాల సభ్యులపై ఉంద ని అన్నారు. బైట ఉద్యోగాలు లేక ఎంతోమంది ఇబ్బంది ప డుతున్నారని, అందుచేతనే ఉ ద్యోగం వచ్చిన మీరు విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చ ర్యలు తప్పవని హెచ్చరించా రు. నిరుపేదలు ఇందిరమ్మ ఇం టి నిర్మాణంలో ఎలాంటి రాజ కీయాలు లేకుండా అన్ని విధా ల సహాయ సహకారాలు అంది స్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా అబివృద్ధి కోసం తాను ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి లను ఎ న్నోసార్లు కలిసి సమస్యలను విన్నవించడం జరిగిందని వివ రించారు.

# ఆరోగ్య శాఖ లో ఉద్యోగాల భర్తీ ప్రజా ప్రభుత్వ విజయం



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** ఆరోగ్య శాఖలో మరిన్ని ఉద్యో గ అవకాశాలు, నోటిఫికేషన్లు, రిక్రూట్ మెంట్లు తీసుకు రావ డంలో తెలంగాణ ప్రజా ప్రభు త్వం విజయం సాధిస్తోందని తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్%-%2 పోస్టులకు నియామకా లకై చర్యలు చేపట్టిన సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, హెల్త్ మినిస్టర్ దామోద ర్ రాజనర్సింహ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదిలాబాద్ రిమ్స్ ఎదుట వారి చిత్రపటాలకు శ్రీ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రె స్ శ్రేణులు పాలాభిషేకం నిర్వ హించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ల్యా బ్ టెక్నీషియన్ గ్రేడ్%-%2 పోస్టుల కు ఎంపికైన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వ చ్చాకనే ల్యాబ్ టెక్నీషియన్ పో స్టుల కోసం ఇప్పటివరకు ఎన్న డూ రాని భారీ నోటిఫికేషన్ వి డుదలైందన్నారు. త్వరలోనే నియామక ప్రక్రియ కూడా పూ ర్తవుతుందన్నారు. యువతకు ఉద్యోగాల రూపంలో న్యాయం చేయడం కోసం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మరిన్ని నోటిఫికే షన్లు త్వరలో రానున్నాయని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ ప్ర ధాన కార్యదర్శి నాగరాజు, టౌ న్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, వెం కన్న మామిడి, సురేందర్ , న ర్సారెడ్డి శైలజ, తిలక్, ఐశ్వర్య, ప్రమోద్, ప్రవీణ్, సువర్ణ, సౌజ న్య, గీత, అయ్యూబ్ ఖాన్, దేవి దాస్, సుభాష్, సచిన్, రామ కృష్ణ, అలీం, ప్రవిణ్ ,సమ్ము, అ ఫ్సర్ ఖాన్, వెంకటేష్, ఫహీ మ్ , ల్యాబ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ కు జల్ సంచాయ్ -జన్ భాగీ దారి అవార్డు

**రాష్ట్ర పతి చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో జల సంర క్షణ కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేసినందు కు గుర్తింపుగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “జల్ చంచాయ్ %-% జన్ భాగీధారీ” కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా సౌత్ జోన్ లో మొదటి స్థానం సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో పాటు రూ. 2 కోట్ల నగదు ప్రో త్సాహకాన్ని కేంద్రం ప్రకటించిం ది. ఈ సందర్భంగా కేంద్ర జనశ క్తి మంత్రిత్వశాఖ 2025 సెప్టెం బర్ 26న సంబంధిత ఉత్తర్వు లను జారీ చేసింది. మంగళ వారం న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, రా ష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. జిల్లాకు లభిం చిన ఈ జాతీయ స్థాయి గుర్తిం పు పట్ల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆనందం వ్య క్తం చేస్తున్నారు

## సింగపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,పారిశుద్ధ పరిసరాలను పరిశీలించిన: ఎంపీ ఓ రత్నాకర్ రావు



**ఖానాపూర్ నవంబర్ 18 (ప్రజాజ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ పనులతో పాటు ఇందిరమ్మ నిర్మాణాలను మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణంలో చలి అధికంగా ఉన్నందున కుటుంబాల్లో పిల్లాపాపల్ని బయట ఎక్కువగా తిరగకుండా జాగ్రత్తలు వహించాలని సింగపూర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు అనంతరం గ్రామాల్లో నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు అధికారులను ఆహ్వానిస్తే స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సైతం పేదెంటి ప్రవేశాలకు రానున్నారని తెలిపారు నిర్మాణాలు జరుగుతున్న ఇళ్లకు నిబంధనలకు అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తే లబ్ధిదారులకు మేలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సిబ్బంది సాగర్ తో పాటు సింగపూర్ గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు




## బాల్య వివాహాలు వల్ల ఆరో గ్యంపై తీవ్ర ప్రభావం- నేరం

**ఐసిడిఎస్ సూపర్ వైజర్ మం జుల**

**బాల్యవివాహాలు, బాలల హక్కులపై అవగాహన**



**నేరడిగొండ, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** బాల్య వివాహాల వల్ల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపు తోంద ని, బాల్య వివాహాలు చేయడం కూడా ఒక నేరమే నని ఐసిడి ఎస్ సూపర్ వైజర్ మంజుల అన్నారు. మంగళ వారం మ హిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభా గం ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కెజిబివి నేరడిగొండలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ బాల్యవి వాహం, రక్షణ హక్కు అను అంశాలపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. బాల్యవి వాహాలు వలన కలిగే నష్టాలు గురించి పిల్లలుకు ఎం ఈ ఓ భూమారెడ్డి వివరించారు. పిల్ల లు ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోష ల్ వర్కర్ రవికాంత్ మాట్లాడు తూ చైల్డ్ హెల్ప్ లైన్1098, పై అవగాహన కల్పించడం జరిగిందని, పిల్లలకు ఎలాంటి స మస్యలు ఉన్నా గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరి గినా ఈ టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం తెలియ జేయా ల్సిందిగా తెలిపారు. బాల్యవివాహాలు చేసినట్లైతే లక్ష రూ పాయల జరిమానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిం చడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు బాలల హ క్కులు తెలియజేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కె జి బివి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులపై మొసలి కన్నీరు కా రుస్తున్న బీఆర్ఎస్

**కేటీఆర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పాయల్ కౌంటర్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** పదేళ్లు అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నడు రైతులను పట్టించుకోలేదని, ఇ ప్పుడు అధికారం పోయాక రైతుల పక్షాన పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ మాట్లాడుతూ మొసలి క న్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు. దఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లా డుతూ కేటీఆర్, మాజీ మంత్రి జోగు రామన్న బిజెపి ప్రభు త్వం పై చేసిన అనుచిత వ్యా ఖ్యలను తీవ్రంగా ఖండించా రు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నా రని అన్నారు. దీనికోసం వేల కోట్ల నిధులను వెచ్చించి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్ట డం జరుగుతుందన్నారు. గత 12 ఏళ్లుగా సిసిఐ కొనసాగి స్తున్న నిబంధనలే ఇప్పుడు కొనసాగుతున్నాయని, అందులో ఎలాంటి మార్పు లేదన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ సీసీఐ కొత్త నిబంధనలను తీసుకువచ్చిందని అస త్య ప్రచారం చేస్తూ, రైతులను పక్కతో పట్టిస్తున్నారని మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీ కార్య కర్తలనే రైతుల ముసుగులో మాట్లాడించి కేంద్ర ప్రభుత్వం పై, సిసిఐ సంస్థ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రైతులపై ఇంతగా ప్రేమ ఉంటే కేంద్రం తీసుకువచ్చిన ఫసల్ బీమా యోజన పథకా న్ని గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించా రు. గతంలో ఆదిలాబాద్ జిల్లా కు వచ్చిన టెక్స్టైల్ పార్కు ఇ తర జిల్లాకు మళ్లీపోతుంటే గ తంలో మాట్లాడని అప్పటి మంత్రి జోగు రామన్న ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మాట్లా డుతున్నారని, ఈ మీడియా సమావేశంలో పలువురు బీజే పీ నాయకులు కిసాన్ మోర్చా అధ్యక్షులు దయాకర్, లాలా మున్నా, సంతోష్, క్రాంతి, దినే ష్ మాటోలియా కృష్ణ యాదవ్, శ్రీనివాస్ .భీమ్సేన్ రెడ్డి.మో హన అగర్వాల్. శ్రీనివాస్ యా దవ్, కేశవ్, రాజన్న తదితరు లు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో పర్యవేక్ష ణకు ఐటిడిఏ పల్స్

**ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల పర్యవేక్షణకు ఐటిడిఏ పల్స్ ఏర్పాటు ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మాట్ పేర్కొన్నా రు. మంగళ వారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ లోని పీఎంఆర్సి భవనం లో ఏర్పాటు చేసిన ప్ర ధానోపాధ్యాయుల వసతి గృ హ అధికారులు ఏటిడిలతో స మావేశంలో పర్యవేక్షణ యాప్ ఐటీడీఏ పల్స్ ను ఆవిష్కరిం చారు. ఆశ్రమ పాఠశాలలో అం దిస్తున్న రోజువారి మెనూ వివ రాలతో ఫోటో ను అప్లోడ్ చే దం ద్వారా విద్యార్థులకు అం దిస్తున్న భోజనం వివరాలు ఉపాధ్యాయుల పనితీరు తరగ తి గదుల బోధనా అంశాలు తెలుసుకోవచ్చు అని అన్నా రు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు, వచ్చేవారం నుండి అన్ని కేటగిరీ ల ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని, పదవ తరగతి వి ద్యార్థులకు అమలు చేస్తున్న 100 రోజుల ప్రత్యేక కార్యక్ర మం పకడ్బందీగా అమలు చేయాలని ప్రతి విద్యార్థి పై దృష్టి సారించాలని కోరారు, విద్యార్థులకు శుద్ధ జలము త్రాగుటకు అందించే విధంగా ఆరో ప్లాంట్ ద్వారా అందించాలని పనిచేయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేయాలని విద్యార్థులకు అందిస్తున్న నీటి నాణ్యత తీసి రోజువారి వివరాలు అందించాలని ఆదేశిస్తూ నీటి నాణ్యతను తెలుసుకొనే టిడిఎస్ పరికరాలని ప్రధానోపాధ్యాయులకు అందించారు.

# నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు పోరాటంచేయాలి






**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** నషా ముక్త్ భారత్ లో భాగం గా భారతదేశ అభివృద్ధిని కో రుకునే ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరా డాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ తెలియజేశా రు. మంగళ వారం స్థానిక మా వల మండలం లోని రెసోనన్స్ వరల్డ్ స్కూల్ లో జిల్లా ఎస్పీ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా పాఠ శాల విద్యార్థులు జిల్లా ఎస్పీకి సాదరంగా ఆహ్వానం పలకడం జరిగింది. మొదటగా విద్యార్థు లచే కలిసి అధికారులందరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం గా పోరాడతానని, డ్రగ్స్ రహి త జీవనశైలిని అనుసరిస్తూ, ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుం డా కృషి చేస్తానని, డ్రగ్స్ కు వ్యతిరేకంగా డ్రగ్స్ రహిత స మాజ నిర్మాణమే లక్ష్యంగా సం కల్పంలో కొనసాగుతున్న య జ్ఞం లో భాగస్వామ్యం అవుతా నని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యా ర్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం అ భివృద్ధి దిశగా వెళ్లాలంటే మా దకద్రవ్యాలకు వ్యతిరేకంగా పో రాడాలని, జీవితంలో ఎన్నడూ కూడా మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచిం చారు. ప్రతి ఒక్క విద్యార్థి పాఠ శాల స్థాయి నుండి ఉన్నత ల క్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాల ని తెలిపారు. తల్లిదండ్రులు ట్రా ఫిక్ నియమ నిబంధనలు పా టించేలా హెల్మెట్ ను ధరించే లా, సీట్ బెల్ట్ ధరించేలా,రాంగ్ రూట్ లో ప్రయాణం చేయకుం డా ట్రిపుల్ రైడింగ్ చేయకుం డా, ప్రోత్సహించాలని తెలిపా రు. మహిళల రక్షణకై జిల్లా పోలీసు వ్యవస్థ షీ టీం బృందంతో 24 గంటలు భద్రతా చర్యలుచే పడుతున్నట్టు, షీ టీం బృందం చే వివిధ అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం జరు గుతుందన్నారు. విద్యార్థులు నిర్భయంగా పోలీసు అక్కకు మీకు కళాశాల నందు పాఠశాల నందు సమాజంలో మరియు ఎక్కడైనా ఎలాంటి అన్యాయం జరిగిన అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న ఈవిటీజింగ్, ర్యాగింగ్, లాంటివి జరిగిన నిర్భయంగా పోలీసు అక్కకు తెలియజేయాలని పోలీసులు తమ సమాచారం బయటకు రాకుండా అల్లరి చేష్టలు నిర్వహించే వారిపై చర్యలు చేపడుతుందని తెలిపారు. ముఖ్యంగా పెరుగుతున్న అభివృద్ధి చెందుతున్న సమాజంలో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్నందున సోషల్ మీడియాలో ఎలాంటి ఇబ్బందులకు గురైన వెంటనే పోలీసు అక్కకు తెలియజేయాలని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగానికి సంప్రదించాలంటే డయల్ 100 లేదా షీ టీం బృందం సంప్రదించాలంటే 8712659953 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలపైకి నార్కో టెర్రరిజం లాంటి వాటిని ఉసిగొలుపుతున్న సందర్భంలో మీరు డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని డ్రగ్స్ ని పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం లాంటివి చేయకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సీఐ కర్ర స్వామి, ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలో ఉట్నూర్

**బెజ్జూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలోమంగళవారం ఆదివాసీల ధర్మ యుద్ధం పోస్టర్లను ఆవిష్కరించిన.ఆదివాసి నాయకులు. అనంతరం ఆదివాసి మండల అధ్యక్షులు కోరిత తిరుపతి ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసి బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ఏకైక డిమాండ్ తో ఈనెల నవంబర్ 23వ తేదీన ఉట్నూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో గ్రౌండ్ లో ధర్మ యుద్ధం పేరిట భారీ బహిరంగ సభను 9 తెగల ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.మహా సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిడం సాకారం, వ్యవస్థాపక అధ్యక్షులు కుర్సింగా ఓం ప్రకాష్, సర్మెడి కొడప శంకర్, కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్రం బక్కయ, కోయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మెస్రం రాజారాం, ఆదివాసీ మహిళ అధ్యక్షరాలు ఎనుకా అమృత, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మెడి సతీష్, ప్రచార కార్యదర్శి సడ్మేక రమేష్, మాజీ సర్పచులు కొమురం హన్మంతు, కర్పేత రమేష్, కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల శ్యామ్ రావు, కొలవార్ మండల ఉపాధ్యక్షులు మనేపెల్లి మల్లేష్, ఆదివాసీ నాయకులు కోరేత లలయ్య, ఆత్రం గంగారాం, ఆత్రం రాజారాం, పురుషోత్తం, నైతం సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.






# సర్వర్ డౌన్‌తో బర్త్-డెత్ సేవలకు ఆటంకం

**మంచిర్యాలరూరల్ నవంబర్18(ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్‌లో ఆధ్వర్యంలో జారీ చేసే జనన మరణ ధ్రువపత్రాల సేవలు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయి.గత నెల రోజులుగా ఆన్‌లైన్ సర్వర్ పనిచేయక పోవడంతో పౌరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉదయం నుంచే కార్పొరేషన్ కార్యాలయానికి చేరే దరఖాస్తుదారులు,గంటల తరబడి ఎదురు చూసినా సర్టిఫికెట్లు జారీ కాకపోవడంతో నిరాశతో తిరిగి వెళ్లాల్సి వస్తోంది.సర్వర్ టెక్నికల్ సమస్య పరిష్కరించడంలో అధికారులకు తల నొప్పిగా మారింది, సమస్యను పరిష్కరించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడంలో ఉన్నతాధి, కారులు విఫలమయ్యారని ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.“పది నిమిషాల్లో పూర్తయ్యే పని కోసం నాలుగు ఐదు రోజులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయవలసి వస్తుందని,అయినా అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వట్లేదు” అని దరఖాస్తుదారులు వాపోతున్నారు. కొత్తగా పుట్టిన శిశువులకు జనన సర్టిఫికెట్లు జారీ కాకపోవడంతో ఆసుపత్రుల్లోనూ ఇబ్బందులు నెలకొన్నాయి.మరణ ధ్రువపత్రాలు లేక పింఛన్, ఇన్సూరెన్స్,లీగల్ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. మధ్యలో సర్వర్ వచ్చి పోయినా, అప్లికేషన్లు సబ్మిట్ అవకపోవడంతో సమస్య యథాతథంగానే కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో ఐటీ విభాగం తక్షణం జోక్యం చేసుకొని ప్రత్యామ్నాయ సర్వర్ లేదా తాత్కాలిక మాన్యువల్ విధానం తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. “పౌర సేవల్లో ఇంత పెద్ద ఆటంకం నెలరోజులుగా కొనసాగడం ఆశ్చర్యకరం.సంబంధిత శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలి” అని నగరవాసులు కోరుతున్నారు.సర్వర్ సమస్య పూర్తిగా పరిష్కారమైతేనే కార్పొరేషన్ సేవలు సాధారణ స్థితికి వస్తాయనే అభిప్రాయం నిపుణులది. ప్రస్తుతం ప్రజలు “జనన%-%మరణ ధ్రువపత్రాల జారీ ఎప్పుడు పునరుద్ధరించబడుతుందని వేచి చూస్తున్నారు.

# మందమర్రి జీఎం కార్యాలయ ఉద్యోగులకు పదోన్నతులు.

**మందమర్రి, నవంబర్ 18(ప్రజాజ్యోతి):** మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురు బదిలీ వర్కర్ ఉద్యోగులకు జనరల్ అసిస్టెంట్ పదోన్నతి ఆఫీస్ ఆర్డర్లను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సంస్థ నిర్దేశించిన లక్ష్యాల సాధనలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇదే నిబద్ధతతో భవిష్యత్తులో కూడా ప్రతి ఒక్కరూ తమ పనితీరును కొనసాగించాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్.ఓ. టు జీఎం జి. లలిత్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎస్కే ఏజెంట్ ఎం.డి. ఖాదిర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏఐటీయూసీ జీఎం ఆఫీస్ పిట్ కార్యదర్శి గీతిక పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ క్లబ్‌లు

- జిల్లా లో 30% రోడ్డు ప్రమా దా లను తగ్గించడమే లక్ష్యం జిల్లా వ్యాప్తంగా 450 రోడ్ సేఫ్టీ క్లబ్ ల ఏర్పాటు
- ప్రజలు స్వచ్ఛందంగా ప్రమాదా లను అరికట్టడానికి కృషి చేయాలి
- ఆదిలాబాద్ బ్యూరో,జాతీయ రహదారిపై ఉన్న దాబా, పెట్రో ల్ బంక్, రిపేర్ షాప్ ల ప్రజ లచే రోడ్ సేఫ్టీ క్లబ్ లు ఏర్పా టు
- రహదారి వెంట ఉన్న ప్రతి గ్రామంలో 5 గురు సభ్యులతో రోడ్ సేఫ్టీ క్లబ్
- ప్రమాదాల నివారణ, ప్రమాద స్థలాల గుర్తింపు క్లబ్ సభ్యుల ప్రధాన కర్తవ్యం
- సభ్యులకు రోడ్డు నియమ ని బంధనలు, ప్రమాదం జరిగిన వెంటనే చేయవలసిన తక్షణ చర్యలపై అవగాహన, శిక్షణ
- 100 ప్రథమ చికిత్స కిట్లను క్లబ్ సభ్యులకు అందజేత
- ప్రమాదాల సంఖ్య తగ్గించ డా నికి, ప్రమాదం జరిగిన వెంటనే చేయవలసిన చర్యలను తీసు కోవడం రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యుల కర్తవ్యం
- స్వయంగా సి పి ఆర్ చేసి స భ్యులకు తక్షణ కర్తవ్యం పై అవగాహన: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా 30% ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా రోడ్ సేఫ్టీ క్లబ్ అనే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఈరోజు గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రారంభించడం జరిగింది. జిల్లావ్యాప్తంగా ప్రమాదాలను అరికట్టి ప్రాణన నష్టాన్ని తగ్గించడమే జిల్లా పోలీసుల లక్ష్యంగా నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలు, రహదారుల వెంట ఉన్న దాబా యజమానులు, పనివారు, పెట్రోల్ బంక్ వారు మరియు వాహన మరియు టైర్ల రిపేరు ప్రజలు, టీ స్టాల్ వ్యక్తులు, రోడ్ సేఫ్టీ క్లబ్ లో సభ్యులుగా కొనసాగుతారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 450 గ్రామాల లో ప్రతి గ్రామం నుండి చురుకుగా పనిచేసే యువకులు వ్యక్తులు ఐదుగురు చొప్పున రోడ్ సేఫ్టీ క్లబ్ లో సభ్యులుగా ఉన్నారు. వీరి ముఖ్య కర్తవ్యం గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహన నియమ నిబంధనలు పాటించేలా రోడ్డు నిబంధనలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. గ్రామాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాన్ని గుర్తించి, ప్రమాదాల నివారణకు చేయవలసిన చర్యలు స్పీడ్ బ్రేకర్లు, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను తీసివేయడం, సూచిక బోర్డులను ఏర్పాటు లాంటి




వాటిని అధికారుల దృష్టికి తీసుకురావడం వారి కర్తవ్యం. గ్రామాలలో ప్రజలకు ఆదర్శంగా ఉంటూ రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ వాటి ప్రాధాన్యతపై రోడ్డు ప్రమాదాలు జరిగే ఆవశ్యకతపై అవగాహనలు కల్పిస్తూ ప్రజలను చైతన్య పరచడం వీరి ప్రధాన కర్తవ్యం. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రాణాలను రక్షించే కర్తవ్యం లో వీరు ప్రధాన పాత్ర పోషించనున్నారు. ప్రమాదం జరిగిన స్థలంలో చేయవలసిన చర్యలపై క్షతగాత్రునికి హృదయ స్పందన ఊపిరి లేని సందర్భంలో సిపిఆర్ చేసి బ్రతికించే శిక్షణను ఈరోజు అందించడం జరిగిందని వీరు నిజ జీవితంలో ప్రాణాలను రక్షించే కర్తవ్యం చేయవలసి ఉంటుందని తెలిపారు.

# తెలంగాణ పత్తి రైతులను సమస్యలను పరిష్కరించి రక్షించండి

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ
- కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ



**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ పత్తి రైతుల సమస్యలను పరిష్కరించి పత్తి రైతులను రక్షించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కోరారు . రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మంగళవారం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ తెలంగాణ పత్తి రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. 2025%-%26 పత్తి కొనుగోలు సీజన్ నేపథ్యంలో, కేంద్ర టెక్స్టైల్స్ యూనియన్ మంత్రి గిరిరాజ్ సింగ్ కు ఎంపీ అధికారిక లేఖ పంపి పలు కీలక సూచనలు చేశారు. సీసీఐ ప్రతిపాదించినట్టు రాష్ట్ర సగటు పత్తి దిగుబడిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించడం తప్పు నిర్ణయం అని ఎంపీ తెలిపారు . ఈ అంచనా రాష్ట్రంలోని 33 జిల్లా కలెక్టర్ లు , వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ధృవీకరించిన డేటాకి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం 6 వేల 680 ఎంఎంటిలు పత్తి కొనుగోలు కాగా, 3 వేల 175 మంది రైతులు మాత్రమే లబ్ధి పొందారన్నారు . పత్తి కొనుగోలు మొత్తం విలువ 52.25 కోట్లని, అందులో 15.04 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు . ఇప్పటికే మోంతా తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పరిస్థితి మరింత దెబ్బతింటుందని, దిగుబడి అంచనాలను తగ్గించే నిర్ణయాన్ని పునర్విమర్శించాలని ఎంపీ కోరారు. అదేవిధంగా, పత్తి మిల్లర్లుఅండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచించిన మాయిశ్చర్ నార్మ్స్, ఎల్ -1, ఎల్ -2 విభజన సమస్య, స్లాట్ బుకింగ్ కష్టాలు, జిన్నింగ్ మిల్లుల కార్యకలాపాల సమస్యలు వంటి అంశాలను కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సానుకూల చర్యలను ఎంపీ ప్రశంసించారు. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్, 176 మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, సీసీఐతో కలిసి జిన్నింగ్ మిల్లుల మ్యాపింగ్, అవగాహన కార్యక్రమాలన్ని రైతులకు మేలు చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ ప్రధాన డిమాండ్లను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు . రాష్ట్ర సగటు పత్తి దిగుబడి 11.74 క్వింటాళ్లుగా కొనసాగించాలని, మాయిశ్చర్ పరిమితిని 20 శాతం వరకు సడలించాలని , మిల్లర్లు అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు .ఈ చర్యలతోనే రైతులకు న్యాయమైన ధరలు మరియు సాఫీ కొనుగోలు ప్రక్రియ సాధ్యమవుతుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్పష్టం చేశారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన మహిళలు

**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా నాయకులు పుట్ట లావణ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీలో మహిళలు బారిగా చేరారు. వారికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజకీయాల్లో మహిళలు ముందుండాలని , మన రాజ్యాధికారం సాధించేందుకు కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

# పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- ప్రధాని మోడీకి జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి బహిరంగ లేఖ



**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల పట్టణంలో బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ కోసం పార్లమెంట్లో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి 42 శాతం రిజర్వేషన్ లకు రాజ్యాంగం బద్దంగా చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రధాని మోడీకి బహిరంగ లేఖ రాశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 130 సార్లు రాజ్యాంగ సవరణలు చేశారన్నారు . అలాగే ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 ను ఐదు రోజుల్లో సవరణ చేసి 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లను కల్పించిన కేంద్ర ప్రభుత్వం 40 సంవత్సరాలుగా బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు . ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను గుర్తించి 42 శాతం రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి బిజెపి బీసీల పక్షాన నిలబడాలని కోరుకుంటున్నామన్నారు . లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్ముల శ్రీనివాస్, గజెల్లి వెంకటయ్య, అందే సంతోష్ బాబు ,ఏదునూరి రమేష్ , మంచర్ల సదానందం, చంద్రమౌళి, అంకం సతీష్, శాఖ పురం భీమాసేన్, పెద్దపెల్లి సూరయ్య, నియాజ్, దొమ్మటి అర్జున్, జి సంతోష్, కరే లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో చేయూత

**కాసిపేట నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాయకపుగూడెం గ్రామ సాయిరాం సంఘం సభ్యురాలికి చేయూతను అందించిన తోటి మహిళా సంఘం సభ్యులు పెద్దనపల్లి గ్రామానికి చెందిన సాయిరాం సంఘం సభ్యురాలు లవుడం కళ భర్త సత్యం గత నెల 12 తేదీన రోడ్డు ప్రమాదంలో తలకు ,నడుము కి తీవ్ర గాయాల కాగా హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిది నిరుపేద కుటుంబం కావడం తో సంఘం సభ్యులు స్పందించి తలో ఇంత జమ చేసి వారికి ఆర్థిక సహాయం మొత్తం 5750 రూపాయలు జమ చేయగా పెద్దనపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వేముల కృష్ణ 2000 తన వంతు ఆర్థిక సాయం అందజేశారు మొత్తం 7750 రూపాయలను వారి పిల్లలకు అందజేసి ఉదారత చాటుకున్నారు




## వైద్య కళాశాలలో "మత్తుపదార్థాల"పై అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల రూరల్ నవంబర్18(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో నశాముక్త భారత్ అభియాన్‌లో భాగంగా జూనియర్,డిగ్రీ కళాశాలల్లో "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమాలు అధికారులు ప్రారంభించారు. ప్రభుత్వ వైద్య కళాశాల మంచిర్యాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా.ఎస్.అనిత డీఎంహెచ్ఓ,రఫ్ఫుఫ్ ఖాన్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి,డా.ప్రసాద్,డా.జగతి, ఎక్సైజ్ సీఐ గురువయ్య, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు అని హెచ్చరించారు. వాటి వలన ప్రవర్తన మార్పులు, జ్ఞాపకశక్తి మందగింపు, గుండెపోటు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కడుపు రక్తస్రావం, మూత్రపిండ దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయని చెప్పారు.మత్తు పదార్థాలు విక్రయించే, కొనుగోలు చేసే,వినియోగించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.యువత మత్తుకు దూరంగా ఉండి ఆరోగ్యకర జీవనశైలి పాటించాలని పిలుపునిచ్చారు.

## నేడు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం.....

### వయోవృద్ధులను గౌరవిద్దాం ...కాపాడుకుందాం

**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** వయోవృద్ధులను గౌరవిద్దాం ...కాపాడుకుందాం . నేడు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణా ప్రభుత్వం జిల్లాల స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం- 2025 పేరిట వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్న ఈ క్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో "వయోవృద్ధులు ప్రపంచ కార్యచరణను నడిపించే మార్గదర్శకులు" మన ఆంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" నినాదంతో వారోత్సవాలను నిర్వహిస్తు న్నారు .ఈ నెల 12 న ప్రారంభం అయిన వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ లు ,ఇతర అధికారులు వయోవృద్ధులు వీటిలో పాల్గొంటున్నారు . ఈ నెల 13న ఆటపాటలు, వినోద కార్యక్రమాలను, 14న ఉచిత ఆరోగ్య శిబిరాలను , 15న వయోవృద్ధుల హక్కులపై అవగాహన ర్యాలీని , 17న జిల్లాస్థాయిలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన, 18 న గ్రామస్థాయిలో సర్పంచ్, ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలను కార్యక్రమాలను నిర్వహించారు. ఇక నేడు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాన్నిభారీగా నిర్వహించడా నికి కలెక్టర్ కార్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు . వృద్ధులు తమ పోషణ, ఇతర ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 14567 నంబర్ లో సంప్రదించ వచ్చుని తెలిపారు. తెలంగాణా ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలోని జిల్లా సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ లో,కలెక్టర్ కార్యాలయం లో ఈ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలను అధికారులు సమన్వయం తో కృషి చేసి విజయ వంతంగా జరుపుతున్నారు . తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007, అలాగే తెలంగాణ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ , సంక్షేమ నియమవళి 2011, సవరణ నియామవళి జీవో ఎంఎస్ నంబర్ 40 తేదీ: 30- 12- 2022 ల ప్రకారం వయోవృద్ధుల వారోత్సవాలు జరుగుతున్న ఈ సందర్భంగా వీరికి సంబంధించిన చట్టంలోని అంశాల సమాచారానని ప్రతి ఒక్కరు తెలుసుకోవలాసిన బాద్యత ఉన్నది . తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ , సంక్షేమ చట్టం 2007 ముందు హిందూ దత్తత పోషణ చట్టం 1956 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోసించ వలసిన పిల్లలదే . తమ బాధ్యత ఈ విషయంలో పిల్లలను అడిగే హక్కు తల్లిదండ్రులకు ఉన్నది.

## భూ బాధితుడి...గోడు వినరండయ్యా సారు

**ఆసిఫాబాద్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి)::** ఆసిఫాబాద్ జిల్లాలో,వాంకిడి మండలం వ్యాప్తంగా భూ బాధితులు కలత చెందుతున్నారు.అన్యాయం జరుగుతుందని రోజురోజుకు పెరిగిపోతున్నారు. ఏండ్లుగా న్యాయం కోసం తిరుగుతున్న తమకు న్యాయం కావడం లేదని చెబుతున్నారు.చివరికి ఎవరి వద్దకు పోతే న్యాయం దక్కుతుందోనని అయోమయంలో భూ బాధితులు పడిపోతున్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగిన నిరాశే తప్పితే నిక్కచ్చిగా న్యాయం దొరకడం లేదంటున్నారు.ఇటీవల ఓ గ్రామానికి చెందిన భూ బాధితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన తీరు వర్ణనాతీతం ఇలాంటి బాధితులు మరెందరో ఉన్నట్లు తెలుస్తోంది. మరికొందరు తమ భూమి వేరే వారు ఆక్రమించి అన్యాయం చేస్తున్నారని కార్యాలయాల చుట్టూ, అధికారులు చుట్టూ తిరిగిన న్యాయం లేదంటున్నారు. రోజులు, సంవత్సరాలు పోతున్న ఎనకటి మనుషులు, ఈ నాటి మనుషులు కాలం చలిస్తున్నా చివరికి తమ ఊపిరి పోయిన తగిన న్యాయం అన్యాక్రాంతం అయిన భూమి తిరిగి వస్తోందో రాదోనని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ బాధితుడి ఐదేళ్ల క్రితం నుంచి న్యాయ పోరాటం కోసం తాను తిరగని ఆఫీసు, పోనీ ఆఫీసరు లేదని భూ బాధితుడు చెబుతున్నా మాటలు ఒకంతకు కన్నీళ్లే వస్తాయి. ఎడూంది న్యాయము ఎడూంది ధర్మము ఎడూంది ఇంకెప్పుడు వస్తుంది న్యాయం అని ఎదురు చూపే కాల గమన ప్రయాణం అవుతుందని భూ బాధితుడి కన్నీటి వ్యథ అంతాఇంతా కాదు చెబితే బారెడు చెప్పకపోతే మూరెడు ఎంతని చెప్పిన కథ అంతే అన్నట్లుగా బాధితులు న్యాయం కోసం ఎదురు చూసే నీరషేయులుగా మిగులుతున్నామని గుండెలు బాదుకుంటున్నారు. న్యాయం కావాలని మొక్కని దేవుడు లేదని,చేయని పూజలు లేవంటున్నారు. మాయమైపోతున్నడమ్మా న్యాయం చేసే వారని బాధితులు అంటున్నారు. ఇంకెన్నాళ్లీ ఈ కార్యాలయాల చుట్టూ, అధికారులు తిరుగుతూ డబ్బులు, సమయం ఉన్న భూమి ఆక్రమణకు గురై బతుకు బరువై గుండె నిండా బాధతో ఏండ్లుగా న్యాయం కోసం ఎదురు చూడడమే కరువాయింది అంటున్నారు. భూమ్మీద మనిషి న్యాయం కోసం వెతుకులాడడం అతిపెద్ద సమస్యగా మారింది.భూ బాధితులు ఎందరో కొందరు న్యాయం అక్కడ దొరక్క పోదా ఇక్కడ దొరక్క పోదా అని ఆశనే తమను బతికిస్తుందని భూ బాధితులు బాహాటంగానే అంటున్నారు. అలుపెరుగని పోరాటం మాత్రం న్యాయం కోసం తిరుగులాడుతూనే వున్నారు. మనుషుల మనసులు మానవత్వంతో నిండిపోయి మరో మనిషిపట్ల ప్రేమతో స్పందించగలిగే నిజమైన మనిషికోసం న్యాయం కోసం ఆవేదనతో ఆలపిస్తున్నారు. సమాజంలో క్షీణించిపోతున్న మానవ సంబంధాలతో పాటుగా న్యాయం కూడా సమస్య



పీడగా మారుతుంది. అయిన వాడు పలుబడి రాజకీయం ఉంటే ఇట్టే పనులు అవుతాయని ఆరోపణలు లేకపోలేదు. ఒక్కక్షణం కూడా న్యాయం దక్కిన బాధితుల్లో ఆ సంతోషకరమైన జ్ఞాపకం మరువనిధి కదా! కొంతమంది అధికారులు డబ్బుల కోసం ఎంతగా దిగజారిపోతున్నారో తెలిసిందే. లంచాలు తిని ఊసులు సైతం లెక్కబెడుతున్నారు.అయిన ఆగని లంచం అనే పదం అంటున్నారు బాధితులు దేవుడే కనులు తెరిస్తే తప్పితే అలాంటి అధికారుల పాపాలు పండవని అంటున్నారు. మనిషిలో అవినీతి అత్యాశ పెరిగిపోవడాన్ని సహించలేకపోతున్నామని బాధితులు ఆవేదన చెందుతున్నారు. అలాంటి అంధకారాల్లో చిక్కిపోయి శిథిలమైపోతున్న మనిషిని చూస్తూ బాధితులు తీవ్రకలత చెందుతున్నారు. తనమీద ఆధారపడిన తోడబుట్టిన వాళ్ళందరిని ఎలా పోషించాలి ఉన్న భూమి అక్రమించారని కొందరు కలత చెంది మనోవేదనకు గురవుతున్నారు. జరుగుతున్న అవినీతి నిర్లక్ష్యం జవాబుదారీతనం బాధలతో బాధితులు కృంగిపోతుతున్నారు.దొంగ కాగితం సృష్టించి 52-60పిట్ల స్థలాన్ని ఆక్రమించారణి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన భూ బాధితుడు దుర్గం తిరుపతి ఆరోపించారు. తనకు జరిగిన అన్యాయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు.ఏండ్లుగా కార్యాలయాల చుట్టుపక్కల తిరుగుతున్న న్యాయం దరికి చేరడం లేదని కన్నీటి పర్యంతం అయ్యారు. ఎక్కడికి పోయిన ఏముంది అన్న విదంగా కాలయాపన అన్యాయం జరుగుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోవర్ధన్ అనే వ్యక్తి కొనుగోలు చేసి యాదవ్, మమతలకు అమ్ముకుని అన్యాయం చేశారన్నారు. వీళ్ళపై కోట్ల కేసు పెండింగ్లో ఉందని తెలిపారు.కోట్ల కేసు వేసిన తేదీ 29,09 2021కేసు కోట్ల పెండింగ్ లో ఉందన్నారు. మళ్లీ ఇప్పటిదాకా రిపోర్ట్ అయితే డిపిఓ పంపా లేదన్నారు. ఇట్టి విషయం పైన జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టర్ స్పందిస్తూ డిపిఓకి పంపుతా అన్నారన్నారు.డిపిఓ మండలానికి పంపుతా అన్నడని తెలిపారు.ఇంతలోనే మూడు అంతస్థుల బిల్డింగ్ అయ్యే ఉందన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే

**జన్నారం,నవంబర్18(ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం రోజున జన్నారం మండలంలో పర్యటించారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అర్హులైన 127 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని రేండ్లగూడ, మొర్రిగూడ, దేవుని గూడ గ్రామాలలో డీసీఎంఎస్, ఐకెపి, పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.కామన్ పెల్లి నుండి తొమ్మిది గుడిసెల పల్లె వరకు నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.దేవునిగూడ గ్రామానికి చెందిన పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ కి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల



సంక్షేమం అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. తహసిల్దార్ రాజా మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్, పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు దుర్గం లక్ష్మీనారాయణ,సయ్యద్ ఫసి ఉల్లా,ప్యాక్స్ ఛైర్మెన్ అల్లం రవి, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, దాముఖ కరుణాకర్,నందు నాయక్,షాకీర్,ముజ్జు పాల్గొన్నారు

# నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రజల సహకారం అత్యంత ముఖ్యం



**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అమ్మకం వంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న "నషా ముక్త్ భారత్" కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. ప్రస్తుత సమాజాన్ని, యువత ను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యత గా పోరాటం చేయాలని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పోలీసు అధికారులు, సిబ్బంది, సీపీఓ సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని సిపి సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచార అందించాలని అన్నారు. యువతలో అవగాహన పెంచేందుకుగాను స్కూళ్ల, కాలేజీలలో ప్రత్యేకఅవగాహన కార్యక్రమాలను రామగుండం పోలీస్ కమీషనరేట్ లో నిర్వహించడం అదేవిదంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై ప్రత్యేకంగా నిఘా పెట్టి వారిని పట్టుకోవడం అదేవిదంగా మత్తుకు బానిసలుగా మారి సేవించే వారిని పట్టుకొని తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ కి నిర్వహించడం రిహాబ్లేటేషన్ సెంటర్లకు పంపించడం జరుగుతుందన్నారు . నషా ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రజల యువత సహకారం కీలకమని, డ్రగ్‌లను నిర్మూలన చర్యలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసులు మరింత కఠిన చర్యలు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు రాజేంద్రప్రసాద్ చంద్రశేఖర్ గౌడ్, బాబురావు, నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పెన్షన్ నర్స్ కు కనీస పెన్షన్ 5 వేలు ఇవ్వాలి...!!!!!

**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** బొగ్గు గనులలో పనిచేసే పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులైన బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ నెలకు 5 వేలను ఇవ్వాలని బిఎంఎస్ కేంద్ర నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి , సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బిఎంఎస్) అడ్వైజర్ పులి రాజారెడ్డి, అధ్యక్షుడు ఎం.రమాకాంత్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి రవీందర్ లు మంగళవారం డిమాండ్ చేశారు. ఈనెల 21న కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ లో గల తాజ్మహల్ హోటల్లో సీఎంపిఎఫ్ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ ల సమావేశం జరగనుందని అందులో బొగ్గు గని కార్మికులకు కనీస పెన్షన్ 5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణి పెన్షన్ దారులకు కనీస ఆసరా పెన్షన్ ఇయ్యడానికి సూచనప్రాయంగా అంగీకరించిందన్నారు . అదేవిధంగా ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా అంగీకరించాయని, కావున బొగ్గు గని పెన్షన్ దారులకు కనీస పెన్షన్ ఎఫ్పిఎస్-71 ప్రకారము సభ్యులకు కూడా ఇవ్వాలన్నారు. వీటితో సహా అన్ని రీజినల్ సీఎంపిఎఫ్ కార్యాలయాలను సొంత భవనాలను నిర్మించాలని, రికార్డు భద్రత అప్డేట్ చేయాలని కోరారు. ఇటీవల గోదావరిఖని రీజియన్ కార్యాలయాన్ని సందర్శించినప్పుడు అక్కడ రికార్డుల భద్రత చిన్నా , భిన్నంగా చింద్ర, వంద్రంగా కనిపించాయని తెలిపారు. అదే విధంగా వీటితో పాటు సీఎంపీఎఫ్ సభ్యులకు ఆన్లైన్ పూర్తి చేసి గృహ నిర్మాణం, మొదలైన వాటిని ఆన్లైన్ పద్ధతిలో పూర్తి చేసే సౌకర్యాన్ని కలిపించాలని, ప్రతినెల కార్మికుడు తన సీఎంపీఎఫ్ మొత్తం సొమ్మును తనకు తాను చూసుకునే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న కేరళ, కొచ్చిన్ లో జరిగే 185 వ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ ల సమావేశానికి అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుందన్నారు ఈ సమావేశంలో విక్రం దేవ్ కోల్ సెక్రటరీ చైర్మన్ గా, శ్రీమతి రూపేంద్ర బ్రాంచ్ సెక్రటరీ, అడిషనల్ కమిషనర్ ఇన్ సంజయ్ కుమార్, కార్మిక సంఘాలు పాల్గొంటున్నారని తెలిపారు.

# రైతు వేదికలో రైతులకు అవగాహన



**కాసిపేట నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ముత్యంపల్లి రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ అధికారులు కపాస్ కిసాన్ అప్ కౌలు రైతుల రిజిస్ట్రేషన్ పత్తి కొనుగోలు పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు పత్తి మద్దతు ధర పొందాలంటే తేమ శాతం 8-12% ఉండాలి అని ఈ సీజన్ లో పత్తి కొనుగోలు సిసిఐ కేవలం కపాస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే కొనుగులు చేయడం జరుగుతుందని అన్నారు దీని కొరకు ప్రతి రైతు యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేయాలి అని తెలిపారు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వ్యవసాయ శాఖ ఆటోమేటిక్ గా చేయడం జరుగుతుందని కానీ గ్రామాల వారిగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద క్రాప్ బుకింగ్ పోర్టల్ లోని రైతులు మొబైల్ నెంబర్ ను తప్పనిసరిగా సరి చూసుకోవాలని అన్నారు మొబైల్ నెంబర్ సరిగా ఉన్న రైతులకు మాత్రమే స్లాట్ బుకింగ్ యాప్ ద్వారా చేయడం వీలవుతుంది అని ప్రతి రైతు తప్పనిసరిగా మొబైల్ నెంబర్ సరి చూసుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్ వ్యవసాయ విస్తరణ అధికారులు డి శ్రీధర్ రైతులు పాల్గొన్నారు



# సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలి

**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి కాలరీస్ లో దీర్ఘ కాలికంగా ఉన్న బీసీ అండ్ ఓబిసి ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలని సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు . ఈ మేరకు నాయకులు సమస్యలపై సింగరేణి డైరెక్టర్( పా) గౌతం పోట్రు ను కలసి సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు . సింగరేణిలో బీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అలాగే అన్ని ఏరియాలలో కార్యాలయాల ఏర్పాటు , లైసెన్స్ గురించి ముఖ్యంగా బీసీ అధికారులు, కార్మికులను రేషియో ప్రకారం అన్ని ఏరియా మరియు డిపార్ట్మెంట్స్ లో భర్తీ చేయాలని కోరినట్లు నాయకులు తెలిపారు . దీనికి డైరెక్టర్ ( పా) స్పందిస్తూ, వీలైనంత తొందరగా తమ సమస్యల పరిష్కారం కోసం చైర్మన్ తో చర్చించి బీసీ కార్మికులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు .డైరెక్టర్ ( పా) ను కలిసిన వారిలో సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమిరిశెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు వివి రావు , జనరల్ సెక్రెటరీ నల్లపూరి రమేష్, చీఫ్ లైసెన్ ఆఫీసర్ పి హరి శంకర్, కార్పొరేట్ లైసెన్ ఆఫీసర్ వేముల మురళి, కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గోలి వెంకటేశ్వర్లు , డీజీఎం, సతీష్ ఎస్సీ బాంచి సెక్రటరీ ఉన్నారు.

# వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన కలమడుగు విద్యార్థిని

**జన్నారం,నవంబర్18(ప్రజాజ్యోతి):** సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో నేటి సమాజం మానవతా విలువలు అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండలంలోని కలమడుగు జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని అయ్యోరు వైష్ణవి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంఈఓ విజయ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి లు మాట్లాడుతూ విద్యార్థులలో మానవతా విలువలను పెంపొందించడం కోసం సత్య సాయి సేవా సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికితీయడానికి భారతదేశపట్ల సమాజం పట్ల మంచి భావాన్ని కలిగి ఉండేటట్లు పెంపొందించే విధంగా సత్యసాయి సేవా సంస్థ నిర్వహించే కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమైనవి అని అన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన అయ్యోరు వైష్ణవిని ఉపాధ్యాయులు సత్యసాయి సేవా సంస్థ వారు అభినందించారు ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ ఆర్గనైజర్ రమేష్, నారాయణ, శ్రీనివాస్,రంగ భూమన్న,మల్లేశం, ఉపాధ్యాయులు చిత్తూరు శ్రీనివాస్ ,ఏ సత్యనారాయణ, నరసయ్య, బాబురావు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి పురస్కారం

**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 18, ప్రజా జ్యోతి:** జల శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్డీ అండ్ జీఆర్) 2024వ సంవత్సరానికి గాను జాతీయ స్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాల్‌లో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా తరపున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు జాతీయస్థాయిలో మొదటి 3 స్థానాలు సాధించాయి. జల్ సంచాయి - జన్ భాగిదారి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం 5 లక్షల 20 వేల 362 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. మొదటి కేటగిరిలో మంచిర్యాల జిల్లా అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది. కేంద్ర జలశక్తి శాఖ జాతీయ 6వ జల పురస్కారాలలో సంయుక్త విజేతలు సహా 46 విజేతలను ప్రకటించింది. ఈ పురస్కారాలను అత్యుత్తమ రాష్ట్రం, అత్యుత్తమ జిల్లా, అత్యుత్తమ గ్రామ పంచాయతీ,అత్యుత్తమ పట్టణ స్థానిక సంస్థ, అత్యుత్తమ పాఠశాల / కళాశాల,అత్యుత్తమ పరిశ్రమ, అత్యుత్తమ జల వినియోగదారు సంఘం, అత్యుత్తమ సంస్థ (పాఠశాల / కళాశాల కాకుండా) అత్యుత్తమ పౌర సంఘంతో పాటు జల రంగంలో అత్యుత్తమ వ్యక్తి అనే కేటగిరీలు ఉన్నాయి. ప్రతి పురస్కార విజేతకూ ప్రశంసపత్రం, ట్రోఫీతో పాటు కొన్ని కేటగిరీల్లో నగదు బహుమతులను అందజేశారు. జాతీయ సంపదగా పరిగణిస్తూ నీటి వనరుల్ని అభివృద్ధి చేయడం, సంరక్షించడంతో పాటు సమర్థంగా నిర్వహించడానికి అవసరమైన విధాన ప్రణాళికను సిద్ధం చేసి, ఆయా కార్యక్రమాలను అమలు పరిచే బాధ్యతను జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక కేంద్ర శాఖను ఏర్పాటు చేసి అప్పగించారు. నీటి నిర్వహణ, జల సంరక్షణల విషయంలో జాతీయ స్థాయిలో చైతన్యాన్ని పెంపొందింపచేయడానికి ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో జల శక్తి శాఖ ఒక విస్తృత ఉద్యమాన్ని కొనసాగిస్తుంది. ఈ దృష్టి కోణానికి అనుగుణంగా, ప్రజల్లో




నీటి ప్రాధాన్యం గురించి అవగాహనను పెంచడానికీ, నీటిని ఉపయోగించుకోవడంలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించేలా వారిని ప్రోత్సహించడానికీ జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్డీ అండ్ జీఆర్) జాతీయ జల పురస్కారాలను ఇవ్వడాన్ని 2018లో మొదలుపెట్టింది. 2వ, 3వ, 4వ, 5వ జాతీయ జల పురస్కారాలను వరుసగా 2019, 2020, 2022, 2023 సంవత్సరాలలో అందించారు. హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ)కు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో 2024 అక్టోబరు 23న 2024 సంవత్సర 6వ జాతీయ జల పురస్కారాల (ఎన్‌డబ్ల్యూఏ) ప్రక్రియను ప్రారంభించగా 751 దరఖాస్తులు వచ్చాయి. న్యాయ నిర్ణేతల సంఘం దరఖాస్తుల పరిశీలన, మూల్యాంకనం పూర్తి చేశారు. ఎంపిక చేసిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలనను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)తో కలిసి కేంద్ర భూగర్భ జల మండలి (సీజీడబ్ల్యూబీ) పూర్తి చేసింది. ఈ క్షేత్ర స్థాయి నివేదికలను ఆధారం చేసుకొని, సంయుక్త విజేతలు సహా మొత్తం 46 విజేతలను 2024 సంవత్సరానికి గాను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి, జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్డీ అండ్ జీఆర్) కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, తాగునీరు, పారిశుధ్య విభాగం కార్యదర్శి అశోక్ కె.కె. మీనా, జల శక్తి శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమ్మ చదువుకోవాలని ఉంది..పాఠశాల పక్కభవనం లేదమ్మా

**పెంకుల గుడిసె వీరికి బడి భవనం సౌకర్యాలేవి**

**ఆసిఫాబాద్, నవంబర్18 (ప్రజాజ్యోతి):** చదివేందుకు కష్టలంటే ఆ కన్నవారి హృదయాలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. చదువు అనేది వెలకట్టలేని బంగారు జీవితాన్ని ఇస్తుంది. చదువు అనేది తల్లిదండ్రుల కళలను కష్టాలను దూరం చేస్తుంది. చదువు అనేది వ్యక్తి జీవితాన్ని, సమాజాన్ని మెరుగుపరుస్తుంది. చదువు ఉద్యోగం పొందడానికి, ఉన్నత స్థానంలో స్థిరపడటానికి సమాజంలో విలువలు నైతికతను పెంపొందించడానికి కన్న తల్లిదండ్రులు చదువు చెప్పి,పిల్లలను ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి కష్టాలను ఇష్టంగా జీవితాన్ని ధారపోసి పిల్లలను చదివిస్తారు. కష్టకాలంలో చదువును కొనసాగించాలనే తల్లిదండ్రుల ఆకాంక్ష పేదల బతుకులు కొన్ని గ్రామాల్లో అంధకారంలోనే మగ్గుతున్నాయి. చివరికి చదువుకునేందుకు భవనం లేక పిల్లలు పెంకుల గుడిసెలో చదువును ఏళ్లదిస్తున్న సన్నివేశం జిల్లా వ్యాప్తంగా పలువురిని కలచివేస్తుంది. అమ్మ ఆకాలంటే అన్నం ఇస్తుంది బడికి పోవాలంటే అన్ని కొనిస్తుంది. ఇంట్లో ఉండడానికి ఇల్లు కట్టిస్తారు తల్లిదండ్రులు తమకు స్థోమత ఉన్నంత వరకు పిల్లలను పిల్లల భవిష్యత్తును చూసుకుంటారు. ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం హీరాపూర్ గ్రామంలో గిరిజన ప్రాథమిక పాఠశాల పూరిగుడిసెలో నడుస్తుందని జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ చైర్మన్ రాథోడ్ రమేష్ తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. తామంతా కూలి పని చేస్తామన్నారు. ఉదయం పొలాలకు వెళ్తామని, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకము లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. పొలం పనులకు వెళ్లి ఇంటికి వచ్చేసరికి సాయంత్రం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి, తమ పిల్లలకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించాలని కోరారు. పాఠశాలకు పక్క భవనం నిర్మించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ చైర్మన్ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ.. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, పసి పిల్లలని తెలిసికూడా నిర్లక్ష్యం వహించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.





# ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్లో ఫిర్యాదు చేయాలి: ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 18 ప్రజా జ్యోతి:** మొబైల్ ఫోన్ లాభనష్టాల్లో మాత్రమే కాదు, వ్యక్తిగత సమాచారం, ఆర్థిక లావాదేవీలు, రోజువారీ కార్యకలాపాల వరకు ప్రతి ఒక్కరికి ముఖ్యమైన సాధనంగా మారిందని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. మంగళవారం ఆసిఫాబాద్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వెబ్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్న 41 మొబైల్ ఫోన్లను యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లు పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్ పోర్టల్‌లో తప్పనిసరిగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోన్ దొంగతనం, పోగొట్టుకోవడం వంటి ఘటనల్లో సీఈఐఆర్ పోర్టల్ ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తోందని, ఫో ఐ యం ఈ ఐ నంబర్ ఆధారంగా ట్రేసింగ్ సులభమవుతుందని తెలిపారు. ఇప్పటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ కేవలం సంభాషణ సాధనం మాత్రమే కాకుండా, యూపీఐ లావాదేవీలు, ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, విద్య, ఆరోగ్య సేవలు వంటి అనేక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ పేర్కొన్నారు. అందువల్ల దానిని కోల్పోయిన వెంటనే చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు. ఫోన్ పోయినట్లు గుర్తించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సీ ఈ ఐ ఆర్ వెబ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే, దానిని గుర్తించి తిరిగి యజమానికి అందించే అవకాశాలు మరింత పెరుగుతాయని ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ అధికారులు, టెక్నికల్ టీం సభ్యులు, ఫోన్ యజమానులు పాల్గొన్నారు.

# యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా వెలిశాల కృష్ణమాచారి ఎన్నిక

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 18 ప్రజా జ్యోతి:** ఇబ్రహీంపట్నం (రంగారెడ్డి జిల్లా), నవంబర్ 17%-%18: తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త రాష్ట్ర కమిటీ ఎన్నికలు పూర్తయ్యాయి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు నేతలకు రాష్ట్ర కమిటీలో స్థానాలు దక్కడం విశేషం. రాష్ట్ర కార్యదర్శిగా వెలిశాల కృష్ణమాచారి, ఉపాధ్యక్షులుగా పాగిడి మాయ, కొట్రంగి శారద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ యూనియన్ సేవలను గుర్తించి తాను రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపులను జిల్లాలో ఖచ్చితంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో చేసిన సేవలకు ధీటుగా మరింత చురుకుగా పని చేస్తానని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు, కార్మిక వర్గాన్ని బలమైన పోరాటాలకు సిద్ధం చేస్తామని కృష్ణమాచారి వెల్లడించారు.



# పనులు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ దీపక్ తివారి



ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 18 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జనసేవలో నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని, నీటి సదుపాయాలు, మరుగుదొడ్లు, భవనాల మరమ్మతులు, విద్యార్థుల కోసం అవసరమైన సాధనాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, విద్య, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ శాఖలకు చెందిన అధికారులు, ఇంజినీరింగ్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల కోసం నిర్మాణంలో ఉన్న భవనాలు, కిటికీలు, తలుపులు, తాగునీటి సదుపాయం, వంటశాల, చిన్నపిల్లల కోసం ఆటపరికరాల ఏర్పాటు వంటి పనులు చాలా చోట్ల పూర్తి దశలో ఉన్నప్పటికీ కొన్ని మండలాల్లో ఆలస్యం జరుగుతోందని అధికారులు నివేదించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ "అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ బాలల భవిష్యత్తు నిర్మాణానికి పునాది. పనులు ఆలస్యం అయితే పిల్లలకే నష్టం. అందువల్ల ఏ శాఖా నిర్లక్ష్యం ప్రదర్శించకూడదు" అని స్పష్టం చేశారు. పెండింగ్ పనులపై రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని, అవసరమైతే అదనపు మానవ వనరులు, యంత్రాలను వినియోగించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో పర్యవేక్షణ బలపడేందుకు మండల అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం అందించే వంటశాలలు మరమ్మతులు కాని చోట్ల వెంటనే పనులు చేపట్టాలని, శానిటేషన్ సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో అధికారులు వివిధ మండలాల్లో పూర్తికాకుండా ఉన్న పనుల వివరాలు అందించారు. సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, నాణ్యతపై రాజీ పడవద్దని అదనపు కలెక్టర్ సూచించారు.

# మున్సిపల్ కార్యాలయంలో నిషా ముక్త్ భారత్ అభియాన్..



మందమర్రి, నవంబర్ 18(ప్రజాజ్యోతి): మందమర్రి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులు, సిబ్బంది, మహిళ సమైక్య బృందాలతో కలిసి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగం మాట్లాడుతు మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ క్రియాశీల బాగస్వామి కావాలని అన్నారు. దేశానికి ఆధారం అయిన యువతను పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాల పై తమ వంతుగా అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ ఏం.సుమతి, రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఏ.రాణి, ఈ.వసంత్, యం.ఏ.సమీర్, విమల రాణి, పున్నం చందర్, వినయ్ శామ్యూల్, బి ప్రదీప్, జి. నీరజ, ఎం.గోపికృష్ణ, బి.శ్యాంబాబు, వి. ప్రభాకర్ రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

# శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని వినతి



వాంకిడి,నవంబర్ 18(ప్రజాజ్యోతి ): కుల దురహంకారహత్యకు గురైన శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రెబ్బెన తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సూర్య ప్రకాష్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం మాట్లాడుతూ గేర్రె గ్రామానికి చెందిన శ్రావణి అనే నిండు గర్భిణీ హత్యకు కారకులైన నింతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను ఆరు నెలల్లో శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కుల దురాంకార హత్య జరిగిన నేటికి ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి భరోసా కల్పించలేదు శ్రావణిది ఇల్లు భూమిలేని నిరుపేద కుటుంబం హత్యకు కారకులైన శివార్ల సత్తయ్య భర్త శివార్ల శేఖర్ మరియు కుటుంబ సభ్యులైన కుమార్ కవితలపై ఎస్సీ ఎస్టీ హత్యాచార నిరోధక చట్టం ప్రకారం తల్లి బిడ్డలను హత్య చేసిన కేసు నమోదు చేయాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఆరు నెలల్లో శిక్షించాలని బాధిత కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియా 5 ఎకరాల భూమి తో పాటు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చాపిడి శివ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి క్రిష్ణ, సాయి కుమార్ నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**ఎంపీఓ శ్రీపతి బాపురావు**

జైపూర్: నవంబర్ 18 (ప్రజా జ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావుఅన్నారు, మంగళవారం జైపూర్ మండలంలోని కాన్కూర్ మిట్టపల్లి గ్రామపంచాయతీలను ఆకస్మికంగా సందర్శించారు. గ్రామాల్లో జరుగుతున్న సానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించి, ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏ ఈ హౌసింగ్ కాంక్షతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించడమే కాకుండా పనులు నెమ్మదిగా సాగుతున్న ప్రాంతాల్లో లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.అనంతరం గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయడంతో పాటు, గడువు ముగిసిన ట్రేడ్ లైసెన్సులను వెంటనే రీన్యువల్ చేయాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులకు ఎంపీవో ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో ఎంపీవో శ్రీపతి బాపురావుతో పాటు ఏ ఈ హౌసింగ్,కాంక్ష, పంచాయతీ కార్యదర్శులు బి. సాయికిరణ్, బి. సురేందర్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు గని ఉద్యోగులకు గ్రాట్యుటీ సీలింగ్ ను పెంచాలి



మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) : బొగ్గు గని ఉద్యోగులకు గ్రాట్యుటీ సీలింగ్ ను పెంచాలని, జూలై 2021 నుంచి 25 లక్షల సీలింగ్ ను పెంచే విధంగా జేబిసిసిఐ సభ్యులు కృషి చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు .కేంద్ర ప్రభుత్వం జనవరి 2024 నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ సీలింగ్ 25 లక్షలకు పెంచినట్లుగా ప్రకటించిందని, అదే విధంగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లో పని చేస్తున్న ఉద్యోగులకు 25 లక్షల సీలింగ్ ను 2025 అక్టోబర్ నుంచి చెల్లించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అదేవిధంగా కోల్ ఇండియా ఉద్యోగులకు కూడా 1, జులై, 2021 నుంచి 25 లక్షల రూపాయల గ్రాట్యుటీ సీలింగ్ పొందాలనే నియమం గ్రాట్యుటీ యాక్ట్-1972 లోని సెక్షన్ (4) లోని సబ్ సెక్షన్ 5 లో ఇవ్వబడింది, దీనిని బెటర్ టర్మ్స్ ఆఫ్ గ్రాట్యుటీ అని పిలుస్తారని, ఈ నియమం 4(5) ప్రకారం కంపెనీ ఉద్యోగులతో ఏదైనా అవార్డు లేదా ఏదైనా ఒప్పందం కుదుర్చుకుని చెల్లింపు చేస్తే దానిలో ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. భారత ప్రభుత్వం 2010, మే, 24 నుంచి గ్రాట్యుటీని 3.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచిందని, కాని 8 వ వేజ్ బోర్డ్ లోని 9.6.0 ఒప్పందం ప్రకారం 10 లక్షల గ్రాట్యుటీ ని జనవరి, 2007 నుంచి అమలు పరిచారని వివరించారు. గ్రాట్యుటీ యాక్ట్ సెక్షన్ 4 (5) కింద కోల్ ఇండియా,సింగరేణి యాజమాన్యం ప్రత్యేక ఒప్పందం చేసుకొని 25 లక్షల గ్రాట్యుటీ సీలింగ్ ను 11వ వేజ్ బోర్డు అమలు నుంచి అనగా జూలై, 2021 నుంచి అమలు పరచాలని బొగ్గు పరిశ్రమలో పని చేసే ఉద్యోగులు కోరుతున్నారని తెలిపారు. ఈ విషయం లో జేబిసిసిఐ సభ్యులు కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యం లతో చర్చించి బొగ్గు గని ఉద్యోగులకు అన్యాయం జరగకుండా జూలై, 2021 నుంచి 25 లక్షల సర్వీస్ గ్రాట్యుటీ సీలింగ్ ను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని చాచా నెహ్రూ కార్మికుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం

**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) : ఖ** మొదటి ప్రధాని చాచా నెహ్రూ కార్మికుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, సహకార సంఘాల రుణాలు ఇచ్చి సంఘాల అభివృద్ధికి తోడ్పడ్డారని వక్తలు అన్నారు . మంచిర్యాల జిల్లా భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు శ్రీకృష్ణ యాదవ సొసైటీ కాజిపల్లి తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకవృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన జరిగాయి .ఈ వారోత్సవాలకు అథితులుగా ఆర్డిఓ శ్రీనివాస్ రావు , డిసిఓ సత్యనారాయణ, ఏసిపి వెంకటేశ్వర్లు, ఎస్సై శ్వేత లు పాల్గొన్నారు .ప్రభుత్వం తోడ్పడాలనే ఉద్దేశంతో సహకార సంఘాలకు ఎన్సీడీసీ నాబార్డ్ లోను ద్వారా సంఘాల అభివృద్ధి కోసం కృషి చేశారని వక్తలు అన్నారు. ఈ సందర్భంగా సహకార సంఘాల అధ్యక్షులకు ప్రశంస పత్రాలతో సత్కరిస్తూ ప్రభుత్వ సంక్షేమం సబ్సిడీ పథకాలని ఎలా సద్వినియోగం చేసుకోవాలో వాటిపై అవగాహనలు చేస్తూ వృద్ధులకు వంద మందికి చలికాలం బ్లాంకెట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యులు డిసిఓ సత్యనారాయణ ఆర్డీవో శ్రీనివాసరావు, ఏసిపి వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ డాక్టర్ రాకేష్ లు మాట్లాడుతూ, సహకార సంఘాలు భారతశం లో దేశపు అనంతరం డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ, సహకార సంఘ వారోత్సవాలకు భోజన కార్యక్రమానికి సహకరించిన పోలంపల్లి మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను ప్రభుత్వం కు విన్నవించారు. పశువులకు, గొర్రెలకు, మేకలకు 8 వేలు ఇవ్వాలని, బర్రెలు, ఆవులు, ఎద్దులకు 50 వేలు ఇవ్వాలని. ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సంఘాలకు ఫామ్ ఫామ్ హౌస్ లు కేటాయించి పాడి పశువులు గొర్రెలు, మేకల కాపరులకు ఫారెస్ట్ అధికారులు వేధింపులను అరికట్టి వారికి జీవో నెంబర్ 559 సవరించి వారికి అడవిలో మేపుకొనుటకు



హక్కులు కల్పించాలన్నారు అనంతరం కులుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు . ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా గొర్రె కాపరుల సంఘం అధ్యక్షులు చేగుంట రాజన్న యాదవ్, జిల్లా బీసీ ఉద్యమ నాయకులు డాక్టర్ చుంచు రాజు కిరణ్, డాక్టర్ చుంచు గురువయ్య, డాక్టర్ ఎంకే రాజేష్, ముదిగిరి కొమరన్న, నియోజకవర్గం అధ్యక్షులు పోతం సమ్మన్న యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, కాట వేణి మహేష్ యాదవ్ , కొమ్ము శ్రీనివాస్ యాదవ్, వేల్పుల పర్వతాలు యాదవ్, కొమ్ము దుశాంత్ కుమార్ యాదవ్, యూత్ అధ్యక్షులు బోయిని మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, దయ్యాల రాజన్న, సిర్రం రాజన్న, సంధన, వేణి, మల్లేష్, దాడి రాజబాబు, ఉష్కమల్ల శ్రీనివాస్, గట్టు మహేష్ యాదవ్, అల్లంల సదానందం యాదవ్, అరిగెల చందు యాదవ్, కొత్త సత్తిరెడ్డి, ఫక్రుద్దీన్ , కొమ్ము సురేందర్, రాజశేఖర్ యాదవ్, మద్దూరి గట్టయ్య యాదవ్, లింగరాజు యాదవ్, సిర్రం పోచన్న తాజా మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## మంచిర్యాల లో మెడికల్ కళాశాల కమాన్ కూల్చివేత






**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల కాలేజీ రోడ్లో గల మెడికల్ కళాశాల కమాన్ ను కూల్చుతున్న సందర్భంగా పెద్ద పెను ప్రమాదం తప్పింది. కాలేజి రోడ్ లో కోట్లాది రూపాయల నిధులతో మెడికల్ కళాశాలను ఇక్కడ నిర్మిస్తున్నారు. పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కళాశాల ను ఇక్కడ నిర్మించక ముందు ఇక్కడ జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉండేది. ఈ మార్కెట్ గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా మార్కెట్ పేరుతో పెద్ద కమాన్ ను నిర్మించారు. జిల్లలో అభి వృద్దిలో బాగంగా ఇక్కడి వ్యవసాయ మార్కెట్ ను తొలగించి ఈ స్థలం లో మెడికల్ కళాశాల నిర్మిస్తున్నారు . పనులు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కమాన్ ని కూల్చి వేయడానికి నిర్ణయం తీసుకొని నేడు కూల్చి వేశారు. కమాన్ కూల్చి వేత సందర్భంగా ఈ కమాన్ ఒక్కసారిగా దానికి దరి దాపుల్లో ఉన్న విద్యుత్ తీగలపై పడి తీగలు తెగిపడ్డాయి. దాంతో అందరు ఒక్కసారి ఖంగు తిన్నారు .ఈ రోడ్లో అటు ఇటు ప్రతిరోజు ద్విచక్ర వాహనాలతో పాటు ఫోర్ వీలర్స్ వాహనదారులు , ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. అధిక విద్యుత్తు ఉన్నా విద్యుత్ తీగలు తెగి పోవడం తో అటుగా వెళుతున్న వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది . ఎవరికి ఎలాంటి ప్రమాదం జరిగినప్పటికీ ఈ కమాన్ కూల్చి వేసిన సందర్భంలో తగు జాగ్రత్తలను సంబదిత అధికారులు తీసుకోకపోవడం పట్ల వాహనదారులు, లు మండిపడుతున్నారు. విద్యుత్ తీగల తెగిపోవడంతో విద్యుత్ అంతరాయం కూడా ఏర్పడింది. ఇలాంటి పనులు చేపట్టేటప్పుడు కచ్చితంగా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని దానికి సంబంధించిన అధికారులు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత అవసరం ఎంతైనా ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు. ఎందుకంటే తెగిపడిన విద్యుత్ తీగలు హై టెన్షన్ తీగలు కావడంతో తృటిలో ప్రమాదం తప్పింది అని చెప్పవచ్చు. అనంతరం విద్యుత్త్ సరపార ను ఆ ప్రాంతం లో నిలిపి వేసి ప్రోక్ లైన్ల ద్వారా మట్టి తీసే పనులను నిరాటంకంగా అక్కడి సిబ్బంది మాత్రం కొనసాగిస్తున్నారు. .

## సర్పంచ్ ఆశావహులు దరఖాస్తు చేసుకోవాలి: డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 18 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లాలో సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తమ తమ గ్రామాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న ఆశావహులు సిద్ధంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు%స్త్ర% పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో సర్పంచ్ ఎన్నికలను డిసెంబర్ రెండో వారంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ తరఫున సర్పంచ్‌గా బరిలోకి దిగాలనుకునే అభ్యర్థులు, స్థానిక నేతలు, ఆశావహులు తమ దరఖాస్తులను తప్పనిసరిగా డీసీసీ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాల ప్రకారం అభ్యర్థుల ఎంపిక జరగనుందని, గ్రామాల్లో ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లగల నిబద్ధత ఉన్న నాయకులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం ఇప్పటికే మండల స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని విశ్వ ప్రసాద్ రావు చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



## బదిలీ వర్కర్స్ కు జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతుల పత్రాలు అందచేత



**కాసిపేట నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** పదోన్నతి పొందిన 14 మంది ఉద్యోగులకు జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పత్రాలు అందజేత మంగళవారం కాసిపేట 1 ఇంక్లైన్ గనిలో బదిలీ వర్కర్స్ గా పనిచేసి జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన 14 మంది ఉద్యోగులకు పదోన్నతి పత్రాల ను మేనేజర్ సతీష్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ అందచేశారు.పదోన్నతులు పొందిన ఉద్యోగులు క్రమశిక్షణ తో,నైపుణ్యం తో పని సీజేసి సంస్థ కు మంచి పేరు తేవాలని,రక్షణ తో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీశాన్,హిమాలయ,బన్న లక్ష్మన్ దాస్,రాజేందర్, సురేష్,రఘురామ్ పాల్గొన్నారు. నాణ్యత వారోత్సవాల విజేతలకు బహుమతులు ప్రధానం. బొగ్గు నాణ్యత వారోత్సవాలలో భాగంగా ఉద్యోగులకు నాణ్యత పై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలు ఎర్రవెల్లి శంకర్ కు మొదటి బహుమతి,బాలకిషన్ కు రెండవ బహుమతి,సంతోష్ కు మూడవ బహుమతి కాన్సులేషన్ బహుమతి అశోక్ కి మేనేజర్ సతీష్,దాగం మల్లేష్, మీనుగు లక్ష్మీనారాయణ అందచేశారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ పిలుపు నిచ్చారు . మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ-2025 కార్యక్రమన్ని మంగళవారం నిర్వహించారు .